# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 26 - జూన్ - 2026 : పేజీలు 8


## పండ్ల తోటల సాగుపై దృష్టి సారించండి

❍ ఎల్ నినో నివారణకు ముందడుగు వేయండి ❍ బత్తలపల్లిలో పర్యటించిన ఈవీసీ విజయ్‌కుమార్



**బత్తలపల్లి, జూన్ 25 మనంన్యూస్ :** ఎల్ నీనో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడవచ్చని వాటిని అరికట్టడానికి పీఎండీఎస్‌తోనేసాధ్యమనిఈవీసీరాష్ట్ర ప్రభుత్వవ్యవసాయ సలహాదారుడు విజయ్ కుమార్ సూచించారు. గురువారం ఆయన జిల్లా పర్యటనలోభాగంగాఏపీసీఎన్ఎఫ్‌సీటీ,ఐవో ఉమ్మడి జిల్లాలప్రాజెక్టు మేనేజర్ లక్ష్మానాయక్‌తో

మిగతా 2లో

## సర్ కార్యక్రమాలపై మంత్రి సవితమ్మ సమీక్ష



➲ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు

➲ పారదర్శకంగా ఓటరు జాబితాలసవరణ చేపట్టాలి.. బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**గోరంట్ల, జూన్ 25 మనంన్యూస్ :** మండలవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ గోరంట్ల లో సమీక్ష నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బూత్ వారీగా కార్యక్రమాల అమలును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ

మిగతా 2లో



## మోదీ,చంద్రబాబు నాయకత్వంలోనే

# రాష్ట్రాభివృద్ధి






✦ మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటుందన్న పరిటాల శ్రీరామ్ ✦ ధర్మవరంలో కూటమి విజయోత్సవ సభ

**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనంన్యూస్ :** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం కొనసాగితేనే... ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలో విజయోత్సవ కార్యక్రమాన్ని సిఎన్బి ఫంక్షన్ హాల్ నందు కూటం ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ప్రధాని మోదీ పాలనకు 12 ఏళ్ళు, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ధర్మవరంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. దేశంలో మోదీ నాయకత్వంలో ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతు న్నాయని మంత్రి పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, దేశ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చినతర్వాతఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మహిళలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోం దని తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ పాలనపై మంత్రి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోఅభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలు వేగంగా అమలవు తుండటాన్ని ఓర్వలేక ప్రతిపక్షం కుల రాజకీయా లకు పాల్పడుతోందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు, సూపర్ సిక్స్ హామీల అమలుపై వచ్చిన విమర్శలకు గణాంకాలతో సమాధానం ఇచ్చారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 1,600 కోట్ల విలువైన

మిగతా 2లో




## ఎట్టకేలకు మళ్ళీ ప్రారంభమైన రోడ్డు విస్తరణ



- కొడికొండ - గోరంట్ల వయా చాగలేరు డబుల్ రోడ్డు
- మాజీ మంత్రి శంకరనారాయణ హయాంలో అనుమతులు
- రెండేళ్ల వ్యవధిలో నత్తనడకగా దోర్నాలపల్లి వరకు పనులు
- మరో రెండేళ్లపాటు ఆగిపోయిన రోడ్డు విస్తరణ
- మళ్ళీ ప్రారంభమవడంతో స్థానికులు హర్షం

మిగతా 2లో

**చిలమత్తూరు, జూన్ 25, మనం న్యూస్ :** ఎప్పుడో ఐదేళ్ల క్రితం చాగలేరు మీదగా కొడికొండ - గోరంట్ల రోడ్డు విస్తరణకు మోక్షం లభించింది. అయితే ముక్కుతూ మూలుగుతూ సగం వరకు రోడ్డు పనులు పూర్తయ్యాయి. ఏమైందో ఏమో రెండేళ్ల పాటు పనులు ఆగిపోయాయి. అయితే ఈ మధ్యనే రోడ్డు విస్తరణ పనులు మళ్ళీ ప్రారంభమయ్యాయి. కొడికొండ



## 48 మంది దివ్యాంగులకు మోటరైజ్డ్ 'నియో బోల్ట్' వీల్ చైర్ల పంపిణీ




జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**పుట్టపర్తి, జూన్ 25 మనం న్యూస్ :** దివ్యాంగుల స్వావలంబనను పెంపొందించేందుకు అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన 48 మోటరైజ్డ్ 'నియో బోల్ట్' బ్యాటరీ వీల్ చైర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ గురువారం పంపిణీ చేశారు. స్థానిక రెవెన్యూ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ సహకారంతో, హ్యుందాయ్ మోబిస్ ఆర్థిక సహాయంతో నియోమోషన్ సంస్థ ఈ వీల్ చైర్లను అందించింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ వీల్ చైర్‌గా ఉపయోగించుకోవడంతో పాటు అవసరమైనప్పుడు స్కూటీగా మార్చుకునే సౌకర్యం కలిగిన ఈ పరికరాలు దివ్యాంగుల ప్రయాణాన్ని సులభతరం చేస్తాయని తెలిపారు. స్వయం ఆధారిత జీవితానికి ఇవి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా

మిగతా 2లో



## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### చోళసముద్రంలో రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ



**లేపాక్షి జూన్ 25, మనంన్యూస్:** లేపాక్షి మండలంలోని చోళసముద్రం గ్రామంలో ఈరోజు కూటమి నాయకుల ఆధ్వర్యంలో రైతులకు రాయితీ ధరలపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు రాయితీ విత్తనాలను స్వీకరించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని నాయకులు పేర్కొన్నారు. గ్రామంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తనాలను పొందారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్, బిజెపి మండల అధ్యక్షులు ఎం నరసింహమూర్తి, జనసేన మండల అధ్యక్షులు బాలాజీ గౌడ్, మాజీ ఎంపీటీసీలు వెంకటేష్, జయచంద్ర, అశోక్, నరేష్, నారాయణస్వామి, పరమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు



**లేపాక్షి, జూన్ 25,మనంన్యూస్**: లేపాక్షిలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతి నిధిఅంజనరెడ్డి జన్మదినవేడుకలను పార్టీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అంజన రెడ్డి పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అంజన రెడ్డి సేవలను ప్రశంసిస్తూఆయనకు జన్మదినశుభాకాంక్షలుతెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త కొత్త మోడల్‌పై దృష్టి సారించండి

### ఎల్‌నీనోపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించండి

### ఎంఎంఎల్ఎఫ్‌లకు సూచించిన ఈవీసీ విజయకుమార్



**బత్తలపల్లి, జూన్ 25 మనంన్యూస్:** రైతులతో కొత్త కొత్త పంటలు సాగు చేయించాలని ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సంస్థ వైస్ చైర్మన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడు విజయ్ కుమార్ ఎంఎంఎల్ఎఫ్(మోడల్ మేకింగ్ లీడ్ ఫార్మర్) లకు సూచించారు. గురువారం బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో ఆయన కలసిన ఎంఎంఎల్ఎఫ్ లకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనాల్సి ఉంటుందని కావున క్షేత్రస్థాయిలో రైతులకు పై అవగాహన కల్పించి పండ్ల తోటలు సాగు, పీఎండీఎస్ సాగుపై అవగాహన కల్పించాలన్నారు. ఎంఎంఎల్ఎఫ్ లు దేరంగుల ప్రసన్నకుమార్, కాశీ, వెంకటరామిరెడ్డి, రామ్మోహన్, దినేష్ బాబు, వీరారెడ్డి, మల్లికార్జున, కుళ్లాయప్ప, ముకాంబిక తదితరులు పాల్గొన్నారు.

## 48 మంది దివ్యాంగులకు మోటరైజ్డ్ 'నియో బోల్ట్' వీల్ చైర్ల పంపిణీ

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హ్యుందాయ్ మోబిస్, టింబక్టు కలెక్టివ్, నియోమోషన్ సంస్థలను ఆయన అభినందించారు. ఎంపిక శిబిరానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 100 మంది దివ్యాంగులు హాజరయ్యారనితెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, నియోమోషన్ సహ వ్యవస్థాపకులు సిద్ధార్థ్, హ్యుందాయ్ మోబిస్ ప్రతినిధి సింధుజ, టింబక్టు కలెక్టివ్ ప్రోగ్రామ్ మేనేజర్లు శ్రీకాంత్, జయశ్రీ పాల్గొన్నారు

## ఎట్టకేలకు మళ్ళీ ప్రారంభమైన రోడ్డు విస్తరణ

నుంచి చాగలేరు మీదగా గోరంట్ల వరకు వాహనాల రద్దీ దృష్ట్యా వైసీపీ ప్రభుత్వం రోడ్డును విస్తరణకు పూనుకుంది. అప్పటి రోడ్డు రహదారుల మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ ప్రత్యేక చొరవతో చకచకగా అనుమతులు మంజూరు చేశారు. మొదట్లో కాంట్రాక్టర్ అత్యంత వేగంగా రోడ్డు పనులు చేశారు. రోడ్డుకు ఇరువైపులా కంకర పనులు పూర్తి చేసిన తర్వాత కల్వర్టులన్నీ మళ్ళీ పూర్తిగా మార్చాలని నిర్ణయించడంతో రోడ్డు పనుల ఆగిపోయాయి. ఆ సమయంలో కంకర చల్లా చదరంగా రోడ్డు మీదకు వస్తుండడంతో వాహనదారులు నానావస్థలు పడ్డారు. ప్రమాదాలు కూడా సంభవించాయి. దీంతో "శంకరన్నా మరోసారి చూడన్నా" అని "మనం" పత్రిక కథనం ప్రచురించిన విషయం విధితమే. దీంతో ప్రారంభమైన రోడ్డు పనులు ముక్కుతూ మూలుగుతూ ఎన్నికల సమయానికి దోర్నాలపల్లి వరకు పూర్తి అయ్యాయి. అనంతరం రోడ్డు పనుల ఊసే లేకపోవడంతో ఇక ఇంతేనేమోనని స్థానికులు ఆశలు వదులుకున్నారు. మరోవైపు గోరంట్ల నుంచి దోర్నాలపల్లి వరకు డబుల్ రోడ్డు కావడంతో వేగంగా వెళ్ళే వాహదారులు అక్కడ నుంచి సింగిల్ రోడ్డు వల్ల ఎక్కడ ఏమి జరుగుతుందోనని భయ పడే వారు. అయితే ఈ మధ్యనే మళ్ళీ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమ య్యాయి. దోర్నాలపల్లి నుంచి కొడికొండ దగ్గరగా బై పాస్ రోడ్డు వేస్తున్నారు. దీంతో స్థానికులు,వాహనదారులు ప్రయాణమిక సులభతరమవుతుందని ఆనందంతో పాటు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఊర్లలో రోడ్డు విస్తరణ చేయాలంటే అడ్డంగా ఉన్న ఇళ్లను తొలగించాల్సి ఉంటుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకొంటారానేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

## మడకశిర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరుణ్ శెట్టి



**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మడకశిర పట్టణంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విశ్వనాథ్ గుప్తా కుమారుడు వరుణ్ శెట్టి ఎన్నికయ్యాడు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డికి అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు ప్రభాకర్ రెడ్డి,బి.నరసింహమూర్తి,నియోజకవర్గంలోని పార్టీ మండల కన్వీనర్లు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,యూత్స్ ప్రతి ఒక్కరికి వరుణ్ శెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా పాటు పడుతానని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపాడు.

## సర్ కార్యక్రమాలపై మంత్రి సవితమ్మ సమీక్ష

ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సర్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరూ సమష్టిగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల బాధ్యులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పండ్ల తోటల సాగుపై దృష్టి సారించండి



కలిసి బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది బోయపాటి పార్వతి తన పొలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన పంటలను పరిశీలించారు. వారికి స్థానిక ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా కూడా లాభసాటి పంటలను సాగు చేయవచ్చున్నారు. తరువాత 5 ఎకరాలలో విత్తన గుళికల విధానంలో పీఎండీఎస్ సోయింగ్‌లో పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పండ్ల తోట పెంపకాన్ని ప్రోత్సహిస్తుందని వాటిని ప్రతి రైతు కూడా సాగు చేసే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వ్యవసాయం, పశుపోషణపై తీవ్ర ప్రభావం చూపవచ్చని వాటిని ఎదుర్కొని సాగును లాభదాయకంగా చేసేందుకు రైతులంతా తక్కువ నీటితో పండే పం టలను ఎంపిక చేసు కోవాలన్నారు. పీఎండీఎస్ పంట సాగు వల్ల నేలను కాపాడుకోవచ్చున్నారు. సూక్ష్మ నీటి సాగు పద్ధతులు పాటిస్తూ ప్రకృతి సేద్యంతో ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అయితే రైతులు ఉద్యాన పంటలు అలాగే ఎల్నినోపై అప్రమత్తంగా రైతులు ఉండేందుకు ఇంటింటా ప్రచారం చేయాలని వివరించారు. ప్రోగ్రాంమేనేజర్లు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ నవీన్, శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి నారాయణ నాయక్, ఏడీఏ లక్ష్మనాయక్ ఏఈవో శ్రీనివాస్,వివెచ్ఎ ఓబులమ్మ, మాస్టర్ ట్రైనర్ హరికుమార్, సుకన్య,ఎల్ వన్ లునరసింహులు, నారాయణప్ప, ఎల్ -2 పార్వతి, సురేంద్ర మండల ఇన్చార్జి సాకేగంగమ్మ,నెట్టెంనాగేంద్రమ్మ ఎంఎంఎల్ఎఫ్ లు, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## మోదీ,చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి నట్లు మంత్రి తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి దేశంలో మంజూరైన ఏకైక మెగా క్లస్టర్‌ను ధర్మవరానికి తీసుకొచ్చినట్లు చెప్పారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసు కొస్తున్నారని, రైతులకు సాగునీటి సమస్యలు పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పీఏబీఆర్ కుడికాలువను హంద్రీనీవా ప్రధాన కాలువతో అనుసంధానం చేసే ప్రణాళికను ప్రస్తావించారు. మరో 15 ఏళ్లపాటు కూటమి అధికా రంలో కొనసాగితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. జనసేన నాయ కుడు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుం డటాన్నిచూసివైసీపీ నాయకులు కుల రాజకీ యాలు చేస్తున్నారని ఆరోపించారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవా లనిసూచించారు. రాష్ట్రంలోప్రస్తుతం శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ పెళ్లి వేడుకలకు హాజరై శుభాకాంక్షలు

### వైసిపి రాష్ట్ర నాయకులు వైసీ గోవర్ధన్ రెడ్డి హాలుకూరు కాంతరాజులు



**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గలో జరిగిన పలు వివాహ రిసెప్షన్ కార్యక్రమాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైసి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలకూరు కాంతరాజులు హాజరై ఇరు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. రోళ్లలోని శ్రీ లక్ష్మీ ప్యాలెస్‌లో జరిగిన జగదీశ్ హర్షిత రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధు వరులను దీవించారు. అదే విదంగా మధుగిరిలోని కుంచిటిగ ఒక్కలిగా సముదాయ భవనంలో జరిగిన రాధాకృష్ణ జీవన్ చైత్ర రిసెప్షన్ లో హాజరై వధూవరులను దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు. మడకశిర పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాల యంలో జరిగిన వైఎస్సార్సీపీ నాయకుడు దాసన్న అన్న కుమారుడు సురేష్ లావణ్య రిసెప్షన్ కి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇరు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. వీరి వెంట అమరాపురం,గుడిబండ మండల వైసిపి కన్వీనర్లు త్రిలోక్ నాథ్, ఎంజేరగౌడ్,నాయకులు సురేష్,మల్లికార్జున, మాజీ సర్పంచ్ ప్రకాశ్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు నగేష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు రఘునందన్, నరసింహులు, పవన్, నాగరాజు, కెంచప్ప,తదితరులు పాల్గొన్నారు.



# మడకశిరలో జరిగిన పీర్ల మహోత్సవంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని తేరు బజారులో గురువారం రాత్రి నిర్వహించిన పీర్ల మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన పీర్ల దేవుళ్ళకు ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం ప్రసాదం స్వీకరించారు.తమ ఆహ్వానం మన్నించి పీర్ల మహోత్సవనకు హాజరైన మాజీ మంత్రి రఘువీరారెడ్డికి నిర్వాహకులు,స్థానిక వాల్మీకి సోదరులు కలసి శాలువా కప్పి,పూల హారం వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పీర్ల మహోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికని,నిర్వాహకులను బాబయ్య ఎల్ల వేళలా అన్ని విధాలుగా కాపాడాలని పెద్దాయన రఘువీరారెడ్డి బాబయ్యను ప్రార్థించి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పీర్ల నిర్వాహకులు, పట్టణ వాసులు,వాల్మీకి సోదరులు, ముస్లీమ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డికి కృతజ్ఞతలు

– రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి మోహన్ కుమార్

**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డికి కొత్తగా ఎన్నికైన ఏపీ యువజన కాంగ్రెస్ కమిటి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిచ్ మోహన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియ జేశారు. గురువారం విలేకరులతో మోహన్ మాట్లాడుతూ తనపై ఎంతగానో నమ్మక విశ్వాసం ఉంచి రాష్ట్ర యూత్స్ కాంగ్రెస్ కమిటీలో ఉన్నతమైన అవకాశం కల్పించినందుకు పార్టీ అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా పాటు పడుతానన్నారు.తన ఎంపికకు ప్రత్యేకంగా ,పరోక్షంగా సహకరించిన పెద్దలు, గురువు సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసారు. అదే విదంగా మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్, మాజీ మార్కెట్‌యార్డ్‌చైర్మన్లుజి.ప్రభాకర్‌రెడ్డి,బి నరసింహ మూర్తి మడకశిర కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులుటీవీఎస్‌మంజునాథ్,మందలపల్లి నాగరాజు, లోకేష్, గౌడప్ప, గురు మూర్తి లకు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేసారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూపార్టీ బలోపే తం, యువత ఆకాంక్షల సాధన,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పరిరక్షణకోసంఅంకితభావంతో పని చేస్తానని యూత్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఎచ్ మోహన్



కుమార్‌తెలిపారు.కాంగ్రెస్‌పార్టీనాయకు లకు,కార్యకర్తలకు,అభిమానులకుప్రతిఒక్కరికి మోహన్ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

# డివిజనల్ పంచాయతీ అధికారిగా వెంకటేశులు బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనంన్యూస్** : ధర్మవరం డివిజనల్ పంచాయతీ అధికారిగా ఏలూరి వెంకటేశులు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులో ఉన్న డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇప్పటివరకు ఈ కార్యాలయంలో విధులు నిర్వహించిన శివకుమారిని బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కడపకు బదిలీ చేయగా, వెంకటేశులు ఎఫ్ఏసీ (పూర్తి అదనపు బాధ్యతలు) కింద బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వెంకటేశులు మాట్లాడుతూ, పంచాయతీ శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది సహకారం, సమన్వయంతో ప్రజలకుమెరుగైనసేవలుఅందించేదిశగాపనిచేస్తానన్నారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ




**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనంన్యూస్** : ధర్మవరం మండలం దర్శినమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ పుష్పలత నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ, ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. సచివాలయ ప్రధాన కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బూత్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.అలాగే జూన్ 29, 30 తేదీల్లో వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి బూత్‌లకు రాలేని చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తాయని చెప్పారు. ధర్మవరం మండల గ్రామీణ ప్రాంతాల్లో 2,637 మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నందున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలనికోరారు.కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, సూపర్‌వైజర్ రాజశేఖర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.36.21 కోట్లతో అమృత్-2.0 పనుల ప్రారంభం

– ధర్మవరం తాగునీటి పనులకు మంత్రి శంకుస్థాపన




**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారందిశగాఅడుగులుపడ్డాయి. అమృత్-2.0 పథకం కింద రూ.36.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ బుధవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.రామ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, దశాబ్దాలుగా పట్టణ ప్రజలనువేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నాలుగు రోజులకోసారి లేదా వారానికి ఒకసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, పంపింగ్, విద్యుత్ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ప్రాజెక్టులో భాగంగా పానుపల్లి ఇంటేక్ వెల్, తమ్మాపురం రా వాటర్ సంప్ వద్ద అధిక సామర్థ్యం గల పంపులు ఏర్పాటు చేయడం తో పాటు, ప్రస్తుతం ఉన్న 25 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు అదనంగా 10 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మరో ప్లాంట్ నిర్మిం చనున్నట్లు తెలిపారు. రామ్‌నగర్, శాంతినగర్, గిరిరాజ్ కాలనీలలో ఒక్కొక్కటి వెయ్యి కిలోలీటర్ల సామర్థ్యం గల మూడు ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు నిర్మించనున్నట్లు చెప్పారు. సుమారు 35.73 కిలోమీటర్ల పాత పైప్‌లైన్ల స్థానంలో కొత్త పైప్‌లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. మున్సి పాలిటీని మూడు జోన్లుగా విభజించి ప్రతి వ్యక్తికి రోజుకు135లీటర్ల సురక్షిత తాగునీరు అందించేలా చర్యలుచేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన నిధులను తిరిగి ప్రజలకే అంకితం చేస్తున్నామని పేర్కొన్నారు.తాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం కోసంరూ.110కోట్లతో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని,తొలివిడతగారూ.4.60 కోట్లు మంజూరై టెండర్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలి పారు. పట్టణంలో 500కు పైగా విద్యుత్ స్తంభాల మార్పిడి పనులుకొనసాగుతున్నాయనిచెప్పారు. పనుల పూర్తి గడువు 18నెలలుఉన్నప్పటికీ, ప్రజలఅవసరా లను దృష్టిలో ఉంచుకుని 12 నుంచి 15 నెలల్లోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంస్థను ఆదేశించి నట్లు మంత్రి తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్‌వెంకటరమణయ్య, పబ్లిక్‌హెల్త్‌ఈఈ సూర్యనారాయణ,డీటీఎచ్‌వో నరసింహుడు, జెడబ్ల్యూఐఎల్ ఇన్ఫ్రా లిమిటెడ్ ప్రతినిధులు, బీజేపీ నాయకులు,అధికారులు,స్థానికప్రజలు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను దీవించిన మాజీ ఎమ్మెల్యేలు

– డాక్టర్ తిప్పేస్వామి కరికెర తిప్పేస్వామిలు



**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం జరిగిన గిరిజ మురళిల శుభ వివాహముహూర్తంనకుమడకశిరస్థానిక మాజీఎమ్మెల్యేలుడాక్టర్ ఎం.తిప్పేస్వామి, కరికెర సుధాకర్ లు హాజరై నూతన వధు వరులకు అక్షింతలు వేసి, పలు పోసి ఆశీర్వదించారు.ఇరు కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియ జేసారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన వారికి శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక

**అమరాపురం,జూన్ 25,మనం న్యూస్:** అమరాపురం మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎంపిక చేసారు.మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని శ్రీ ఆదినాథ దిగంబర జిన మందిరం(జైన దేవాలయం) ఆవరణంలో గురువారం మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు కలసి సమావేశమై మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు కె.సిద్దేశ్ కుమార్(మనం),గౌరవ సలహాదారులుగా బి.తిమ్మప్ప(లీగల్ పాయింట్), అధ్యక్షులుగా ఏఎస్ మల్లికార్జున (అక్షయ), ఉపాధ్యక్షులుగా మల్లెల ఎన్.తిప్పేస్వామి (తేజ న్యూస్), కోశాధికారిగా ఎస్.సిద్దేశ్వర (తెలుగోడు),ఇసి సభ్యులుగా పిజె తిప్పేస్వామి(సాక్షి),ఎన్ వి హనుమంతరాయ(ఈనాడు),ప్రశాంత్ కుమార్ జైన్ (మనం) జర్నలిస్టు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జునకు నూతన కార్యవర్గ సభ్యులు కలసి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనవర్కింగ్‌జర్నలిస్టులకార్యవర్గంనిర్వా హకులు మాట్లాడుతూ మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు, ముఖ్య ంగా జర్నలిస్టులకు ఇంటి నివాస స్థలం, ప్రభుత్వ ఇంటి నిర్మాణం,సాగుభూమి,తదితరవాటి సాధన కోసం పాటుపడుతామనివారుస్పష్టంచేసారు. అమరాపురంమండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం అభివృద్ధికి ప్రతిఒక్కరుసహకరించాలన్సిందిగా వారు కోరారు.



## రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి



**అనంతపురం, జూన్ 25 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో తిరుపతిలో ఈ నెల 29వ తేదీన జరగబోయే రాష్ట్ర స్థాయి సమావేశాని అన్ని విద్యార్థి సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, జేఏసీ రాష్ట్ర కమిటీని అన్ని జిల్లాల అధ్యక్షులు వారు ఎన్నుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని విద్యాసంస్థలు అనవసరంగా విద్యార్థి సంఘాల నేతల పైన కేసులు పెట్టించారని వాటి పైన కూడాఅన్ని విద్యార్థి సంఘాలు కలుపుకొని న్యాయ పోరాటం చేయా లన్నారు. రాజకీయ పార్టీలకు, కుల సంఘాలకు, ఏవిధమైన ప్రాంతీయ సంఘాలకు సంబంధం లేకుండా విద్యార్థి జేఏసీ కమిటీ ఈ సమావేశం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కావున అన్ని సంఘాల నుంచి ఒక్కొక్కరిని కలుపుకొని జేఏసీ చైర్మన్‌కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైసిపి సి ఇసి సభ్యులు డాక్టర్ తిప్పేస్వామి



**రొళ్ల,జూన్ 25,మనంన్యూస్:** రొళ్లలోని శ్రీ లక్ష్మీ ప్యాలెస్ లో బుధవారం రాత్రి జరిగిన రొళ్ల గ్రామానికి చెందిన పోస్ట్ నరసప్ప( దొడ్డనరసప్ప ) మనుమరాలు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే,వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యులు డాక్టర్ ఎం తిప్పేస్వామి హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు.ఇరు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి పెళ్లి వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యేతో పాటు,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వైసిపి మాజీ మండల కన్వినర్ నరసింహరెడ్డి, లాయర్ రంగనాథ్, మున్సిపల్ మాజీ చైర్మన్ తనయుడు జయరాజ్,మాజీ వైస్ సర్పంచ్ రవి,మాజీ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్‌శ్రీనివాస్,జిల్లాఎస్సీసెల్‌కార్యదర్శి మంజు నాథ్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వినర్ నవీన్, సీనియర్‌నాయకులు సుధీర్‌రెడ్డి, గుండుమల నగేష్,తదిత రులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ పట్ల బిఎల్ఓలతో కలసి ఇంటింటికి వెళ్లిన జనసైనికుడు వెంకటేష్ గుప్తా

**మడకశిర,జూన్ 25,మనంన్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో చేపట్టిన ఎస్ఐఆర్ లో భాగంగా బిఎల్ఓలతో కలసి జనసైనికుడు కెఎస్ వెంకటేష్ గుప్తా ఇంటింటా పర్యటించారు.గురువారం మడకశిర పట్టణంలోని 10,11వార్డులలో ఓటర్ జాబితా దరఖాస్తులు భర్తీ చేయడంలో భాగంగా అయన బిఎల్ఓలతో కలసి ఇంటింటి పర్యటించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2002 సంవత్సరం ఓటర్ల జాబితా ఆధారంగా ప్రతి ఇంట్లో కూడా ఓటరును చైతన్య పరుస్తూ బిఎల్ఓ లు అందిస్తున్న దరఖాస్తును పూర్తి స్థాయిలో భర్తీ చేయించడం జరుగుతుందన్నారు.కావున ప్రతి ఓటరు బిఎల్ఓ లకు తప్పకుండ వారు అడిగిన రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అందించి తమ ఓటు హక్కును యథావిధిగా జాబితాలో కొనసాగించుకోవాల్సిందిగా జన సైనికుడు వెంకటేష్ గుప్తా కోరారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓలతో పాటు వైసిపి బిఎల్ఏ రఘురామ్,పాల్గొన్నారు.



# రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించాలి

- శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రం సందర్శన - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి




**అమరాపురం,జూన్ 25,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం పట్టణంలోని శిర రోడ్డులో గల శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంను గురువారం మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యులు డాక్టర్ తిప్పేస్వామి సందర్శించారు.ఈ సందర్భంగా అయన వక్క చెట్లు పెట్టేందుకు గుంతలు తీసే హోల్ డిగ్గర్ మిషన్ కొనుగోలు చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కర్నాటక సరి హద్దులో గల అమరాపురం శిర రోడ్డులో తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కె.సిద్దేశ్ కుమార్ తన కుమారుడు శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంను ప్రారంభించడం ఈ ప్రాంత రైతులకు ఎంతగానో దోహద పడుతుందన్నారు.శ్రీ గణేష్ రైతు సేవా కేంద్రంలో పవర్ వీడిర్,చాప్ కట్టర్, మిల్కింగ్ మిషన్,పవర్ స్ప్రేయర్,బ్రష్ కట్టర్స్,హోల్ డిగ్గర్, చైన్ షా,డ్రిప్ ఇరిజిషన్ లతో పాటు వాటికి సంబందించిన స్పెర్ పార్ట్స్,ముఖ్యంగా సర్వీస్ చేయడం ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఏది ఏమైనను రైతులకు అందుబాటులో ఉంటూ మరింత మరుగైన నాణ్యమైన సేవలుఅందిస్తూమంచిపేరుసంపాదించి కోవాల్సిందిగా రైతుసేవాకేంద్రంయజమాని గణేష్ కుమార్ కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామి పలు సూచనలు,సలహాలు చేసారు.వీరి వెంట మడకశిర మున్సిపల్ మాజీ చైర్మన్ తనయుడు జయరాజు, మడకశిర పట్టణం వైసిపి మాజీ కన్వీనర్ తలారి సతీష్ కుమార్,వైసిపి ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు జిల్లడగుంట మంజునాథ్ ,అమరాపురం మండల డీలర్లసంఘంమాజీ అధ్య క్షుడు శివకుమార్,వైసిపి నాయకులుపుల్లీకుంట గాలి దానెగౌడ,మాజీ డీలర్ మంజునాథ్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# దళారి నిర్లక్ష్యంతో నష్టపోయిన నేరేడు రైతు...!

- నేలరాలిన నేరేడు కాయలు - పెట్టుబడి దత్తగా నష్టపోయిన రైతన్న



**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనంన్యూస్ :** దళారి నిర్లక్ష్యం కారణంగా నేరేడు తోట రైతు నష్ట పోయిన ఘటన ధర్మవరం మండలం ఓబుల్ నాయనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు ఆదినారాయణ సాగు చేసిన నేరేడు తోటను ఓ వ్యాపారి ముందస్తు ఒప్పందం మేరకు కొనుగోలు చేశారు. అయితే పంట కోతకు సిద్ధమైన సమయంలో వ్యాపారి తోటలో కాయలను కోయించకుండా వదిలేయడంతో చెట్లపై ఉన్న నేరేడు పండ్లు నేలరాలిపోయాయి. దీంతో విక్రయించాల్సిన దిగుబడి పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతు వాపోయాడు. పెట్టుబడి దక్కని దయనీయ పరిస్థితి...దీర్ఘకాలంగా శ్రమించి సాగు చేసిన పంట, వ్యాపారి నిర్లక్ష్యం వల్ల నష్టపోవాల్సి వచ్చిందని రైతు ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.చెట్టుమీదఉన్నకాయలు తొలగించి నష్టటికీ..పెట్టినపెట్టుబడులు కూడాతిరిగి వచ్చే పరిస్థితి





లేకుండా పోయిందన్నారు. దళారీల వల్ల దగా పడ్డానని సాగు రైతు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు రైతన్నలకు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయంచేయాలని కోరారు. గ్రామంలో ఈ ఘటన రైతుల్లోఆందోళనకుగురిచేస్తోంది.పంట కొనుగోలు ఒప్పందాల్లో రైతుల ప్రయోజనాలను పరిరక్షించే చర్యలుతీసుకోవాలనిస్థానిక రైతులు కోరుతున్నారు.

# గ్రామాల సుస్థిర అభివృద్ధికోసం రైతన్న మీ కోసం ఇంటింటా ప్రచారం

మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్

**అమరాపురం,జూన్ 25,మనం న్యూస్:** గ్రామాల సుస్థిర అభివృద్ధి కోసం రైతన్న మీ కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నట్లు అమరాపురం మండలం వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ పరిధిలోని దేవగానపల్లి గ్రామంలో గురువారం రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ దేవగానపల్లి గ్రామంలో గురువారం 'రైతన్న మీకోసం ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లోని రైతు కుటుంబాలను సందర్శించి ఖరీఫ్ సీజన్‌లో అమలు చేయనున్న పథకాలు, వ్యవసాయ సాంకేతికతలు, పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు.రైతులకు ఏపీఏఐ ఎంఎస్ 2.0 ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం, యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియ గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయవద్దని, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు ఏఓ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడిపై రైతులకు విలువైన సలహాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని ఏఓ వివరించారు.



'రైతన్న మీ కోసం' వారోత్సవాలు ఈ నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, కూటమి నాయకులు, స్థానిక రైతులు,రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ వెల్ఫేర్ పాలసీ బాండ్ల పంపిణీ

**ధర్మవరం అర్బన్, జూన్ 25, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వెల్ఫేర్ పాలసీ బాండ్లను గురువారం ధర్మవరం పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్‌రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి పి. అమర్ నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వరకుమారి పాల్గొని బాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూటీఎఫ్ నాయకుల సంక్షేమం, ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని వెల్ఫేర్ పాలసీని రాష్ట్ర, జిల్లా, మండలస్థాయినాయకులకు అందిస్తున్నట్లు తెలిపారు.పాలసీకిందనాయకులకు అనారోగ్య కారణాలతో శస్త్రచికిత్సలు అవసరమైన సంద ర్భాల్లో రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు. అలాగే పాలసీదారుడు మరణించిన పక్షంలో రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు వివరిం చారు.



యూటీఎఫ్ నాయకులకు సామాజిక, ఆర్థిక భరోసా కల్పించడమే ఈ వెల్ఫేర్ పాలసీ ప్రధాన లక్ష్యమనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్ అధ్యక్షుడు ఎం. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వెంకట కిషోర్, సీకే పల్లె అధ్యక్షుడు పెద్దకోట్ల సురేష్, ధర్మవరం అర్బన్ ప్రధాన కార్యదర్శి హెచ్. రామాంజనేయులు, పుల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి కార్మికుల సమస్యలు పట్టవా.?

**- కార్మికులందరికీ ఒకటే వేతనం ఇవ్వాలి - కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సెక్టార్ అజెండానా.! - జులై 7వ తేదీన చలో విజయవాడ జయప్రదం చేయండి**



**అనంతపురం, జూన్ 25, మనంన్యూస్ :** మున్సిపల్ రంగంలో పనిచేసే శానిటేషన్, ఇంజనీరింగ్, స్కూల్ ఫీచర్ వాచ్మెన్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు అనంతపురం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం దగ్గర వందలాది కార్మికులతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్‌గౌడ్‌హాజరయ్యారు. ఆయన మాటాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులు న్యాయమైన పోరాటాల కోసం సమ్మె చేస్తుంటే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ సమ్మె టెంపుల్ దగ్గరకు వచ్చి మీ సమస్య మా సమస్యగా అధికారులకు వస్తేనే మిమ్మల్ని పర్మిట్ చేస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలు అయింది అధికారంలోకి వచ్చి ఏమైంది మీ హామీ అని ప్రశ్నిస్తున్నామన్నారు. రోడ్లపై చెత్తవుడుస్తూ, నగరాలన్నిటిని కూడా పరిశుభ్రంగా పెడుతుంటే వెట్టి చాకిరి చేస్తూ కార్మికుల సమస్యలు పక్కకు పెట్టి, కేవలం కార్పొరేట్ సెక్టర్ ను ప్రోత్సహించేది ఆ జెండాగా దిశగాకూటమిప్రభుత్వం అడు గులేస్తుంది. తక్షణమే కార్మిక రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. అనంతపురం జిల్లాలో గుంతకల్, కళ్యాణదుర్గం జనాభా పెరుగుదల కనుగుణంగా కార్మికుల సంకల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. సచివాలయ సిబ్బంది కార్మికులపై పెతనం చెలాయిస్తున్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, శానిటేషన్ కార్మికులకు పనిచేసేందుకు పనిముట్లు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించాలని, స్కూల్ స్వీపర్ వాచ్మెన్ సమస్యలు పరిష్కరించి ఫుల్ టైం కంటెంట్స్ వర్కర్స్‌గా గుర్తించి 16,000 గౌరవ వేతనం ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ ఇంజనీరింగ్ కార్మికుల విభాగాలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పచెప్పే విధానాన్ని విరమించుకోవాలని, హైకోర్టు ఉత్తర్వులు మేరకు ఒప్పంద, పొరుగు సేవా కార్మికులను పర్మినెంట్ చేయాలని, 60 సంవత్సరాల నుండి రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగ కోసం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేసే విధంగా చూడాలని, పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని నగరంలో కార్మికుల సంఖ్యను పెంచాలని, గ్రాడ్యూటి చట్టం మేరకు గ్రాడ్యూటి విడుదలచేయాలని,పిఆర్సివిడుదల చేసి మధ్యంతర భృతి 30శాతం విడుదల చేయాలని, పర్మినెంట్ కార్మికులకు విడుదల చేసిన బకాయిలన్నీ తక్షణమే విడుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు ఉత్తర్వులు పాటించాలని, జీవో నెంబర్ 25 ప్రకారం మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరహారం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల పదవీ విరమణ 62 సంవత్సరాలు పెంచింది, అదేవిధంగా ఔట్సోర్సింగ్ రంగంలో పనిచేసే కార్మికుల వయసు కూడా 62 సంవత్సరాలకు పెంచాలని కోరుతూ, కార్మికు లందరికీ ఒకటే వేతనం 35000 ఇవ్వాలని కోరుతూ జులై ఏడో తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిరంజీవి, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు నరసయ్య, ఏబీసీ జిల్లా కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శివకృష్ణ, జిల్లా నాయకులు వేణుగోపాల్ నాయుడు, కొండయ్య, తిరుమలయ్య, దేవమ్మ, ఎర్రప్ప, బాలు, వీర, గిరి, కాంతమ్మ, అలివేలమ్మ, హుసేన్, సుజాత, ఆదిలక్ష్మి, వాసు, ఇషాక్, కార్తీక్, నాగరాజ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# రండి! పోలియో వ్యాధిని తరిమికొడదాం

**డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి**



**అనంతపురం, జూన్ 25 మనంన్యూస్ :** పోలియో నిర్మూలనకు కొన్ని అడుగుల దూరంలో ఉన్నామని, ఈనెల 28న జరుగునున్న పోలియో టీకాల కార్యక్రమం విజయవంతానికి కలిసి రావాలని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి.దేవి పిలుపుఇచ్చారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు నూటికి నూరు శాతం మందికి పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పురపాలక శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. 0-5 సంవత్సరాల మధ్య వయసున్న 2,83,430 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 5,247 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలను కలుపుకుని మొత్తం 1,623 పోలింగ్ బూతులలో పోలియో చుక్కలు వేస్తారన్నారు. జన రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో పోలియో చుక్కలు వేసేందుకు 58 ప్రత్యేక బృందాలు, 68 మొబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. తొలిరోజు మిగిలిపోయిన చిన్నారులను గుర్తించేందుకు 29, 30వ తేదీల్లో గృహ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేసే విధంగాచర్యలుతీసుకున్నట్లుచెప్పారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలుస్వచ్ఛంధ సంస్థలను సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని వైద్యాధికారులను ఆదేశిం చామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పల్స్ పోలి యో కార్యక్రమంవిజయవంతంఅవుతుందని, ఐదేళ్లలోపు పిల్లలందరినీ పోలియో బూత్లకు తరలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లాలోని వైద్యాధికారులందరికీ గురువారం జూమ్ మీటింగ్ ద్వారా శిక్షణతో పాటు సూచనలు, సలహాలుఅందివ్వనున్నట్లుజిల్లా వైద్యాధికారితెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాలు అధికారి ప్రసన్న భారతి, ప్రోగ్రాం అధికారి విష్ణుమూర్తి, మలేరియా అధికారి ఓబులు, డెమో అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భీమనేని వారి గృహప్రవేశానికి హాజరైన పరిటాల శ్రీరామ్



**ధర్మవరం అర్బన్,జూన్ 25 మనం న్యూస్:** ధర్మవరం పట్టణంలోని శివరాం నగర్ లో భీమనేని వారి నూతన గృహ ప్రవేశానికి బుధవారం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ఆయనకు 25 వార్డు తెదేపా ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, సోదరుడు భీమనేని శంకరయ్య కుటుంబ సభ్యులు మంగళ వాయిద్యాల మధ్య సాధారణంగా స్వాగతం పలి కారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ కార్యక్రమంలో అర్చకులు వేద మంత్రొచ్చనలు చేశారు. పరిటాల శ్రీరామ్ కు అర్చకులు కళ్యాణోత్సవ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్ ను సెలవతో సన్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తో పాటు కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు సుధాకర్, ఫణి కుమార్, భీమనేని విజయ్ సారథి, జయ సారథి, మాధవరెడ్డి, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాస్, చింతపులుసు పెద్దన్న, బొట్టు కిష్ట, జింకల రాజన్న, నగేష్, వైకాపా నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# నిడగల్లు క్షేత్రంలో ఘనంగా స్వాతి నక్షత్రం పూజలు

**- దేవస్థానం అర్చకులు హరీష్ బట్టర్**



**అమరాపురం,జూన్ 25,మనంన్యూస్:** అతి పురాతన మైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం సందర్భంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు, పంచామృ తభిషేకం,ప్రత్యేక అలంకరణచేసి,స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండా బెట్టి ప్రాకారోత్సవం చేపట్టారు. అదేవిదంగా పలు హోమాలు జరిపి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. దేవాలయం అభివృద్ధికమిటి సేవాట్రస్ట్ఆధ్వర్యంలోభక్తులకుఅన్న దాసోహం నిర్వహించారు. ఈప్రాంతవాసులేకాకుండాకర్నాటక,ఉమ్మడి అనంతపుర ము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

**సకాలంలో వేరుశనగ విత్తన పంపిణీ**

**టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున**



**బెలుగుప్ప 25 మనంన్యూస్ :** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ దెయ్యం అంటూ సకాలంలో రైతులకు వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తున్నామని జిల్లా నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం నందు రైతులకు వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేశారు. పిఎసిఎస్అధ్యక్షులుకేంచరాముడు,లక్ష్మీబాయితదితరులు పాల్గొన్నారు

# తమిళనాడు తిరుప్పూర్ లో శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ విఎంపాండురంగప్ప**



**రొళ్ల,జూన్ 25,మనంన్యూస్:** తమిళనాడు తిరుప్పురులోని శ్రీ మహా లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మ వారిని దర్శించుకున్నట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూశ్రీ మహా లక్ష్మీ ఆలయలో తిరుప్పూర్ స్వామిగా ప్రసిద్ధి చెందిన స్వామి వారిని భక్తి శ్రద్దలతో మర్యాద పూర్వకంగా కలిసి పలహారాలు, పూలమాలను అందజేసి స్వామి వారి ఆశీస్సులు పొందామన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండలం టిడిపి మాజీ కన్వీనర్ రామాంజి నేయులు, రొళ్ల మండలం బిసి సెల్ అధ్యక్షుడు నాగరాజు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఎం. రవికుమార్, నాయకులు హనుమంతరాయప్ప,తదితరులు పాల్గొన్నారు.

# నార్సింపల్లిలో భక్తి పారవశ్యంతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ

**– కర్ణాటక పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా మహా పునః ప్రతిష్ఠ**
**– వేలాదిమంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా వేడుకలు**
**– అన్నదానం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తి నాటకాలతో పండుగ వాతావరణం**

**గోరంట్ల, జూన్ 25 మనం న్యూస్ :** మండలంలోని నార్సింపల్లి గ్రామం గురువారం భక్తి పారవశ్యంతో కళకళలాడింది. గ్రామంలోని పవిత్ర శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు కొనసాగిన ఆధ్యాత్మిక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కర్ణాటక పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కలశాభిషేకాలు, వేదాశీర్వచనాలు నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. అఖండ దీపారాధన, గంగాపూజ, గణపతి పూజ, నవగ్రహ హోమాలు, విమాన గోపుర పూజ, పూర్ణకుంభ స్వాగతం తదితర కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాయి. మామిడి తోరణాలు, అరటి దిమ్మెలతో గ్రామమంతా అలంకరించడంతో నార్సింపల్లి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఆలయానికి నార్సింపల్లి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి నిర్వహించిన భక్తి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఆకట్టుకోగా, భక్తి భావం ఉట్టిపడేలా వేడుకలు సాగాయి. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది.





# ఓ యువత మేలుకో – గంజాయి మత్తుకు బానిస అవ్వకు

**– పోస్టర్ల విడుదల చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ సాయి కృష్ణ**



**కదిరి, జూన్25 మనంన్యూస్:** యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు ఎ ఐ ఎస్ పి ఆధ్వర్యంలో "ఓ యువత మేలుకో -- గంజాయి మత్తుకు బానిస అవ్వకు" అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ సాయి కృష్ణ,టౌన్ సీఐ నారాయణ రెడ్డి ,ఎక్సైజ్ సీఐ,సీనియర్ న్యాయవాదులు లోకేశ్వర్ రెడ్డి ,నరసింహులు మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టివేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువకులు తమ లక్ష్యాలను సాధించేందుకు విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ, సామాజిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అదే విధంగా మహిళల భద్రత, రక్షణ, సాధికారత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన "మహిళా శక్తి" యాప్ గురించి వివరించారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక బటన్ నొక్కడం ద్వారా పోలీసు శాఖకు సమాచారం చేరే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు.మహిళలు, బాలికలు తమ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఇబ్బంది లేదా వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసు సహాయం పొందాలని సూచించారు. ప్రజలందరూ చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండి, మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు మహిళా భద్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐ ఎస్ పి రాష్ట్ర ఇంచార్జ్ యాదళ్ళ రాజేష్, ఎ ఐ ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ,నాయకులు పృథ్వీ, అవినాష్ పాల్గొనారు నాయకులు మాట్లాడుతూ :-యువతలో అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# విద్యార్థులు సమస్యలు పరిష్కరించని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

**– పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**
**– వైద్య విద్య ప్రైవేటీకరణ ఆపాలి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు**



**కళ్యాణదుర్గం జూన్ 25 మనంన్యూస్:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జులై 1 నుంచి 4వ తేదీ వరకు కర్నూలు నగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధికారంలోకి రాక ముందు విద్యార్థులకు ఇచ్చేటువంటి హామీలు అమలు చేయకుండా రాష్ట్రమంతా ఏదో పెద్ద చేశామన్న ఆనందంలో సంబరాలు చేసుకుంటున్నారు మాకు కావాల్సింది సంబరాలు కాదు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వంద రోజుల్లో పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే నేటికి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇంతవరకు జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ పైన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు సిద్ధలా వ్యవస్థలోకి చేరాయి విద్యార్థులు చదువుకుంటున్న సందర్భంలో పైన గోడలకు ఉన్నటువంటి పెచ్చులు ఊడి విద్యార్థుల తలలు పైలేటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా పాఠశాలల్లో కనబడతా ఉంది వాటి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టాన్ని పట్టణ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో ఎంత వసూలు చేయాలని ఒక చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ ఈ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు దాన్ని పాటించకపోవడం లేదని మండిపడ్డారు.. వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది పేద మధ్య తరగతి తల్లితండ్రులు తమ కూతుర్లు కొడుకులు మంచి కోచింగ్ పంపిస్తే నీట్లో ర్యాంకు వస్తే డాక్టర్లు అవుతారన్న ఆనందం ఉంటే దేశవ్యాప్తంగా మొన్న జరిగినటువంటి నీటి ప్రవేశ పరీక్ష లీకైతే మన రాష్ట్రంలో ఉన్న విద్యాశాఖ మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం సరైనది కాదని మండిపడ్డారు జులై 1 నుంచి 4వ తేదీ వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర శిక్షణ తరగతులలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాల పైన చర్చించి రాష్ట్రవ్యాప్తంగా సమరసిర పోరాటాలకు శ్రీకారం చూస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ గర్ల్స్ కన్వీనర్ మౌలిక నియోజకవర్గం ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ సహాయ కార్యదర్శి మను నాయకులు రమేష్ బన్నీ రవి తిప్పేస్వామి రమేష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం వేడుకలకు రూ.50 వేల ఆర్థిక సాయం

**నల్లచెరువు జూన్ 25 మనం న్యూస్ :** మండల కేంద్రంలో నిర్వహించనున్న మొహర్రం వేడుకలకు నల్లచెరువు మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనారాయణ రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని గురువారం మొహరం కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం వేడుకలు నల్లచెరువులో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయని అన్నారు. సామాజిక ఐక్యతను పెంపొందించే ఈ కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.మొహరం కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మొహర్రం వేడుకల్లో పాల్గొని పీర్ల స్వాములకు మొక్కులు సమర్పించిన గంటా నరహరి



**గుత్తి, జూన్ 25 (మనం న్యూస్):** గుత్తి పట్టణంలో జరుగుతున్న మొహరం ఉత్సవాల సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, పార్టీ అధికార ప్రతినిధి గంటా నరహరి గురువారం కుటుంబ సమేతంగా పీర్ల స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మొక్కులు సమర్పించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గంటా నరహరి మాట్లాడుతూ, గుత్తి పట్టణంలో ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే మొహరం ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పీర్ల స్వామివారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుఖశాంతులు, అభివృద్ధి, ప్రజల సంక్షేమం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం వేడుకలు గుత్తి పట్టణ ప్రత్యేకతగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి వేడుకలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొహరం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# సర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో కళావతి

**కదిరి రూరల్ జూన్ 25 మనం న్యూస్:** కదిరి నియోజవర్గం కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 143 బూతు నందు యస్ఐఆర్ మ్యాపింగ్ పైకదిరి ఆర్ డి ఓ కళావతి ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పై ప్రజలకు ఎలా చేసుకోవాలో బూత్ అధ్యక్షులకు వివిధ పార్టీల బిఎల్ఏలు గ్రామ ప్రజలకు తెలియజేసి వాటి మీదప్రజలకు ఉన్న సందేహాలను తెలుసుకొని వాటి మీద ఉన్న అపోహలను తొలగించాలని స్థానిక బీఎల్ఓలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డిఓ కళావతి తాసిల్దార్ రెడ్డి శేఖర్ ఆర్ ఐ విజయ్ కుమార్ బిఎల్ఓ.చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మెగా లోక్ అదాలత్

**– కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి.**
**– అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 25:** ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాల మేరకు జూలై 11 న జాతీయ మెగా లోక అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులతో లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వీలైనంత ఎక్కువగా కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, భరణం కేసులు, చెక్ బౌన్స్, ప్రమాద కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, చిన్నపాటి తగాదా కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీకాదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు తగిన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. న్యాయశాఖ పరంగా రాజీ అయ్యే కేసులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. జూలై 1వ తేదీ నుండి ఫ్రీ సిట్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, న్యాయవాదులు అప్పటి నుండే కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, ఏపీపీ గోపాల్ కృష్ణ, ఏజిపి రామచంద్రప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ముస్లిం లకు మొహర్రం శుభాకాంక్షలు

**– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**పుట్టపర్తి, జూన్ 25 మనం న్యూస్ :** మొహర్రం పండుగ సందర్భంగా ముస్లింలకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహర్రం పండుగ త్యాగం, కరుణ, శాంతి సందేశాలను ప్రపంచానికి చాటిచెప్పే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఈ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలిపారు. మొహర్రం పండుగ సమాజంలో సోదరభావం, మానవత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.




## రైతన్న మీకోసం రైతుల కోసం

**నంబులపూలకుంట జూన్ 25 మనం న్యూస్:** మండల కేంద్రం పరిధి పి కొత్తపల్లి, పెడబల్లి , ధనియాని చెరువు, మరికొమ్మదిన్నె, గౌకన నపల్లి ,వెలిచలమల, గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో పోలప్ప, ఈవో ఆర్ డి మాధవరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి ఏటా రైతన్నలకు వారి ఖాతాలో 20వేల రూపాయలు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి జమ చేయడం జరుగుతుందని అందులో . కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కరపత్రాలు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి అందజేసి రైతు ల నుండి వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడు. అలాగే ఈ ఏడాది వర్షాలు చాలా తక్కువగా కురుస్తాయని ఏల్ ని నో ప్రభావం ఉన్నందున వర్షాలు అనుకున్న మోతాదులో పడకపోవచ్చు కాబట్టి తక్కువ నీటి తో పండించే పంటలను వేసుకోవాలని అన్నారు. ముఖ్యముగా పీఎండిఎస్, సీడ్ పెల్లట్రైజేషన్ విధానాన్ని పాటించడం వల్ల వర్ష భావా పరిస్థితులను ఎదుర్కొంటుంది కాబట్టి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పాటించడం వలన వర్షా బావ పరిస్థితులను ఎదుర్కొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు,టిడిపి కో కన్వీనర్ రంగారెడ్డి, జనసేన మండల కన్వీనర్ చౌదరి, కేపీ అంజనప్ప నాయుడు, మాజీ సర్పంచ్ రామగంగిరెడ్డి, బిజెపి నాయకుడు గురివిరెడ్డి, ఆయా రైతు సేవ కేంద్రం పరిధిలోని సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణగ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

**నల్లచెరువు, జూన్ 25 మనం న్యూస్:** మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లీ స్వర్ణగ్రామాన్ని ఎంపీడీఓ అశోక్ కుమార్ రెడ్డి గురువారం సందర్శించి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ బాబురావుతో కలిసి గ్రామంలో అమలవుతున్న బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, ఎస్ఐఆర్ సర్వే పురోగతి, 'తల్లికి వందనం' పథకానికి సంబంధించి విద్యార్థులు, తల్లుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా అర్హులైన వారందరి వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పనులను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.



## గ్రామదేవతలకు పూజలు చేసిన ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ

**శింగనమల జూన్ 25 మనం న్యూస్:** శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకే ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు సాగుబడి కార్యక్రమం శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ జి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు అధ్యక్షులు జి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈరోజు కూడా సాగుబడి కార్యక్రమం సింగనమల గ్రామంలోని రైతుల అందరితో కలిసి గ్రామ దేవతలకు టెంకాయలు కాయ కర్పూరం సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించి మేళ తాళాలతో సాగుబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పంటలు వేసుకుని పంట నూర్పిడితో మంచి లాభాలు తీసుకోవాలని గ్రామ దేవతలను పూజిస్తూ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది ఈ సందర్భంగా శింగనమల చెరువు ఆయకట్టు కింద వరి పంట సాగు చేయుటకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచనలు సలహాలతో అలాగే వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో వరి పంటకి ఏ రకమైన ఎరువులు వాడాలో అధికారులు సూచించిన సూచనలు తప్పకుండా పాటిస్తూ మంచి దిగుబడి వచ్చే విధంగా ఆ భగవంతుని ఆశీస్సులు రైతులందరికీ ఉండాలని ప్రార్థిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు సింగనమల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుండెపోటుతో యువకుడి మృతి

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 25 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన రిటైర్డ్ డి ఎస్ డబల్ ఓ సత్యనారాయణ కుమారుడు కార్తీక్ 41 గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఉదయం కార్తీక్ అనారోగ్యంతో ఉన్నట్లు గుర్తించిన భార్య, కుటుంబసభ్యులు స్థానిక ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. చిన్న వయసులోనే కార్తీక్ మృతి చెందటంతో భార్య, ఇద్దరు పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక మాకు దిక్కెవరు డాడీ అంటూ పిల్లలు కన్నీళ్ల పర్యంతం కావడం అందరినీ కలిచివేసింది. స్థానిక దొడగట్ట రోడ్డు లోని స్వగృహంలో కార్తీక్ మృతదేహాన్ని ఉంచారు. కొడుకుని కోల్పోయిన దుఃఖంలో ఉన్న రిటైర్డ్ డిస్వ సత్యనారాయణ దంపతులను సహచరులు, బంధువులు విద్యానగర్ వాసులు ఓదార్చి ధైర్యం నింపుతున్నారు. రాజకీయ ప్రముఖులు వచ్చి కార్తీక్ భౌతిక కాయానికి నివాళి అర్పించారు.





## చిన్న జలాలపురంలో ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కల పంపిణీ

**రైతులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో భాస్కర్, కన్వీనర్ మారుతి నాయుడు**



**శింగనమల జూన్ 25 మనం న్యూస్ :** మండలంలోని చిన్న జలాలపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద రైతులకు పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో భాస్కర్, ఉపాధి హామీ పథకం కన్వీనర్ మారుతి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు తోట పంటల సాగు, పండ్ల మొక్కల పెంపకం, సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో కలిసి పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరులు కల్పించడమే లక్ష్యంగా పండ్ల తోటల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో భాగ్యలక్ష్మి టిడిపి నాయకులు సుధాకర్ సావిత్రమ్మ నారాయణస్వామి చలపతి రాజశేఖర సురేష్ ప్రసాద్ ఆది నరసింహులు గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన వేరుశనగ విత్తనాలు వెంటనే పంపిణీ చేయాలి



**– ఏపీ రైతు సంఘం డిమాండ్**

**నల్లచెరువు, జూన్ 25 మనంన్యూస్ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలను తక్షణమే పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నల్లచెరువు వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు వేరుశనగ సాగుకు సిద్ధమవుతున్నప్పటికీ, మండలంలోని వందకు పైగా రైతులు విత్తనాల కోసం డబ్బులు చెల్లించి 18 రోజులు గడిచినా ఇప్పటికీ విత్తనాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీలో జాప్యం కారణంగా సాగు పనులు ఆలస్యమవుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.మరోవైపు డీఏపీ ఎరువుల కొరత కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు.కొంతమంది వ్యాపారులు డీఏపీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ అమ్మకాలను అరికట్టి, రైతులకు అందుబాటు ధరల్లో సరఫరా చేయాలని కోరారు.ఖరీఫ్ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తగినంతగా అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు టి. శ్రీరాములు, ఎం. వెంకటస్వామి, బి. సుధాకర్ రెడ్డి, టి. శివయ్య, ఈ. చంద్రశేఖర్, జి. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ అసిస్టెంట్లకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి

**– ఎస్కేయూ ఉద్యోగులకు హైకోర్టు తీర్పు అమలు చేయాలి.**

**– సానుకూల హామీ ఇచ్చిన వి సి**

**– –హైకోర్టు ఉత్తర్వులును వెంటనే అమలు చేయాలని వినతి.**

**–ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ భాస్కర్.**

కుందుర్పి జూన్ 25,మనం న్యూస్: శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్లకు హైకోర్టు తీర్పు మేరకు మినిమం టైం స్కేల్ ఉత్తర్వులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఎస్కేయూ ఉద్యోగులకు హైకోర్టు తీర్పు అమలు చేయాలని కోరుతూ ఉపకులపతి ప్రొఫెసర్ జ్యోతి కుమార్ వారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో నల్లపల్లి విజయభాస్కర్ మాట్లాడుతూ ఎస్కేయూ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్లు ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ల్యాబ్ అసిస్టెంట్లు చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ విషయాన్ని గౌరవ హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వివరించారు.తద్వారా హైకోర్టు ఈ ఉద్యోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ల్యాబ్ అసిస్టెంట్లకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా నల్ల పల్లి ,విజయభాస్కర్ కోరారు. ఎస్కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ జ్యోతి కుమార్ వెంటనే స్పందిస్తూ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఇఎ నాయకులు ఆదిశేషయ్య, జోషి కుమార్ , ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ ఉద్యోగులును పాల్గొన్నారు.



## త్యాగం, కరుణ, సామరస్యానికి ప్రతీక మొహర్రం

**– ముస్లింలకు మొహర్రం శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**పుట్టపర్తి, జూన్ 25 మనం న్యూస్ :** మొహర్రం పండుగ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ముస్లింలకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, కరుణకు ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగ సమాజానికి శాంతి, సహనం, మానవతా విలువలను చాటిచెబుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రవక్త మహమ్మద్ మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం పండుగను జరుపుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ పండుగ మనిషిలో సేవాభావం, త్యాగనిరతి, సామరస్య భావనలను పెంపొందిస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, మొహర్రం పండుగను శాంతియుత వాతావరణంలో, సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## శ్రీ వారి స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పెద్దయెత్తున పాల్గొన్న శ్రీ వారి భక్తాదులు



**కదిరి రూరల్ జూన్ 25 మనం న్యూస్:** రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి వద్దనున్న స్తోత్రాద్రి కొండకు గురువారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనీ గిరి ప్రదక్షణ నలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహ సేవా సమితి నాయకులు కుటాల లక్ష్మణ మాట్లాడుతూ తలచినంతనే మోక్షం ప్రసాదించే ఆ ఖాద్రీ లక్ష్మీ నారసింహుడు కాటమ రాయుడుగా కొండల లక్ష్మీ నారసింహుడుగా కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో కదిరి కొండపై స్తోత్రాద్రి మొదట పాదం మోపారని అందుకే భక్తులు ఇక్కడ శ్రీ వారిని ఖాద్రీ లక్ష్మీ నారసింహుడుగా కొలుస్తున్నారని ,శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతి నెలా పెద్దఎత్తున శ్రీ వారి భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొనటం జరుగుతోందనారు..శ్రీ వారి స్తోత్రాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం కదిరి కొండ చుట్టూ రహదారి మార్గానికి పూనుకున్న కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు శ్రీ వారి భక్తుల తరపున శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు .ప్రతి నెలా శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు దాతల సహకారంతో మహా ప్రసాద వితరణ , శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున మజ్జిగ ప్యాకెట్లను , మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ గిరి ప్రదక్షిణలో కదిరి తహసీల్దార్ రెడ్డి శేఖర్ పాల్గొని శ్రీ వారి కొండకి ప్రత్యేక హారతి ఇచ్చి గోవింద నామస్మరణతో భక్తులతో పాటుగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.నేటి నుంచి పర్యావరణం పరిరక్షణలో భాగంగా కొండల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం దాతల సహకారంతో పేపర్ ప్లేట్లు , ప్లాస్టిక్ గ్లాసులు నిషేధించి వాటి స్థానంలో స్టీల్ ప్లేట్లను, స్టీల్ గ్లాసులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గ నిర్మాణం కోసం సహకరించిన ప్రభుత్వ అధికారులకు , ఆలయ అధికారులకు , పట్టణ ప్రముఖులకు శ్రీ వారి భక్తులు , శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు అభినందనలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రెడ్డి శేఖర్ తో పాటు శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహ సేవా సమితి సభ్యులు కుటాల లక్ష్మణ శరత్ కుమార్ రెడ్డి. లోకేష్ విష్ణు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## మా వీధికి రోడ్డు వేయించావమ్మా... నువ్వు చేసిన మేలు మర్చిపోలేమమ్మా...

-కృతజ్ఞతల ఆలింగనంతో మంత్రిని హత్తుకున్న వృద్ధురాలు
-భావోద్వేగానికి గురైన మంత్రి సవితమ్మ...ప్రజా సమస్య పరిష్కారానికి ప్రజల ప్రేమాభిమానాలే నిదర్శనం



**గోరంట్ల, జూన్ 25 మనం న్యూస్ :** ప్రజా ప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు చెప్పడం సాధారణమే. అయితే ఆ కృతజ్ఞత ప్రేమగా, ఆప్యాయతగా, ఆలింగనంగా వ్యక్తమైతే అది ప్రత్యేక ఘట్టంగా నిలుస్తుంది. గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామంలో అలాంటి హృద్యమైన సంఘటన చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవితమ్మను గ్రామానికి చెందిన ఓ వృద్ధ మహిళ ఆప్యాయంగా హత్తుకుని తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఎంతో మంది నాయకులు వచ్చారు... వెళ్లారు... కానీ మా వీధికి రోడ్డు వేయించలేదు. నువ్వు మంత్రి అయిన తర్వాత మా వీధికి రోడ్డు వేయించావమ్మా. మా కష్టాలు తీర్చావు. చాలా సంతోషంగా ఉందమ్మా... నువ్వు చేసిన మేలు మర్చిపోలేము" అంటూ వృద్ధురాలు భావోద్వేగంతో మంత్రిని అభినందించింది. రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడిన తమ వీధి ప్రజలకు మంత్రి సవిత చొరవతో ఉపశమనం లభించిందని ఆమె పేర్కొంది. ప్రజా సమస్యను గుర్తించి పరిష్కరించినందుకు కృతజ్ఞతగా మంత్రిని హత్తుకుని తన ప్రేమాభిమానాలను చాటుకుంది. వృద్ధురాలి అభిమానానికి చలించిన మంత్రి సవిత సైతం ఆమెను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆశీస్సులు, ప్రేమాభిమానాలే తమకు మరింత బాధ్యతను గుర్తు చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. వృద్ధురాలు చూపిన ఆప్యాయత, మంత్రి చూపిన ఆదరణ కార్యక్రమానికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరిస్తే వారు చూపించే ప్రేమాభిమానాలకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.రోడ్డు కోసం ఎదురు చూసిన ఓ వీధికి న్యాయం చేసినందుకు, కృతజ్ఞతగా వృద్ధురాలు మంత్రిని హత్తుకున్న ఈ సంఘటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## రైలులో ల్యాప్‌టాప్‌లు, మొబైళ్లు చోరీ చేసిన దొంగ అరెస్ట్

**– రూ.6 లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం**
**– హిందూపురం జి.ఆర్.పి పోలీసుల చాకచక్యం**



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 25:** రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు తదితర విలువైన వస్తువులను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను హిందూపూర్ ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.6 లక్షలకు పైగా విలువైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుడు కె. నాసిర్ ఖాన్ (30), శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం కొడిగెనహళ్లి గ్రామానికి చెందినవాడని పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 1వ తేదీన జె. భార్గవ కృష్ణ అనే బీటెక్ విద్యార్థి హంపి ఎక్స్‌ప్రెస్ (రైలు నం.16591)లో ప్రయాణిస్తుండగా తన ఆసూస్ టుఫ్ గేమింగ్ ఏ15 ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్ చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు హిందూపూర్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో సిఆర్ . నెంబర్.34/2026, సెక్షన్ 303(2) బిఎన్ఎస్ -2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖచ్చితమైన సమాచారం మేరకు గుంతకల్లు రైల్వే డీఎస్పీ పర్యవేక్షణలో రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎస్. హారూన్ బాషా, కదిరి జీఆర్‌పీ ఎస్ఐ సి. బాలకృష్ణ, హిందూపూర్ జీఆర్‌పీ ఇన్‌చార్జి, హిందూపురం ఆర్‌పీఎఫ్ ఎస్ఐ సాయినాథ్ మరియు వారి సిబ్బంది గురువారం హిందూపూర్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నం.3 వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో అతడు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. విచారణలో నిందితుడు ధర్మవరం--హిందూపూర్ మార్గంలో రాత్రి వేళ హంపి ఎక్స్‌ప్రెస్‌లో సంచరిస్తూ నిద్రిస్తున్న ప్రయాణికుల నుంచి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువులు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. చోరీ చేసిన వస్తువులను తన ఇంట్లో దాచి ఉంచి, వాటిని విక్రయించేందుకు బెంగళూరుకు తీసుకెళ్తుండగా పట్టుబడినట్లు వెల్లడించాడు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:** ఆసూస్ టుఫ్ గేమింగ్ ఏ15 ల్యాప్‌టాప్, చార్జర్, సొనాటా వాచ్, డెల్ ప్రేసిషన్ 5690 ల్యాప్‌టాప్, లెనోవో థింక్ బుక్ ల్యాప్‌టాప్, టైటన్ వాచ్, వివో వై 7 5జి మొబైల్, శామ్సంగ్ గెలాక్సీ బుక్ 5-360 ల్యాప్‌టాప్,డెల్ ల్యాప్‌టాప్, సాంసంగ్ ఎస్24 మొబైల్, ఫాస్సిల్ వాచ్, ఇయర్ బడ్స్, హెచ్.పీ 255 జి8 ల్యాప్‌టాప్, మరో మూడు సాంసంగ్, వివో మొబైల్ ఫోన్లు, మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ.6 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని గుంతకల్లులోని స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.రైళ్లలో జరుగుతున్న ఆస్తి చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని జీఆర్‌పీ అధికారులు తెలిపారు. ప్రయాణికులు రైళ్లలో నిద్రించే సమయంలో తమ విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 139 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

## విత్తన గుళికలతో తక్కువ వర్షాల్లోనూ మెరుగైన దిగుబడులు

**– ప్రకృతి వ్యవసాయానికి పి ఎం డి యస్ పద్ధతి వరం**

**– రైతు సాధికార సంస్థ గౌరవ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్)**



**సత్యసాయి జిల్లా, జూన్ 25మనం న్యూస్ :** వాతావరణ మార్పులు, ఆలస్య వర్షాలు, తక్కువ వర్షపాతం వంటి పరిస్థితుల్లో రైతులకు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం ఆశాజనక ఫలితాలను ఇస్తోందని రైతు సాధికార సంస్థ గౌరవ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి. విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) తెలిపారు. గురువారం



బత్తలపల్లి, నల్లమడ, ఓడీసీ, అమడగూరు మండలాల్లో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఆయన, విత్తన గుళికలతో సాగు చేసిన పొలాల్లో అధిక మొలక శాతం, సమానమైన మొక్కల పెరుగుదల, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడటం వంటి ప్రయోజనాలను పరిశీలించారు.విత్తన గుళికల ద్వారా విత్తనాలకు అవసరమైన సూక్ష్మజీవులు, పోషకాలు, రక్షణ ఒకేసారి లభిస్తాయని, మొదటి వర్షం కురిసిన వెంటనే వేగంగా మొలకెత్తి పంటలు బలంగా ఎదుగుతాయని వివరించారు. సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రైతులు సమూహాలుగా ఏర్పడి పి ఎం డి యస్ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని సూచించారు.

## శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కందికుంట



**కదిరి, జూన్25 మనంన్యూస్:** తలుపుల మండలం గొల్లపల్లి తాండ నందు శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ని దుశ్యాలులతో సన్మానించడం జరిగింది.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన సుభాష్ గాంధీ



**హిందూపురం (మనం న్యూస్) జూన్ 25.** కడప జిల్లా పులివెందుల పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం వైసిపి సీనియర్ నేత వైపి సుభాష్ గాంధీ. ఈ సందర్భంగా పులివెందుల క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని చూడడానికి ఇసుకేస్తే నేల రానంత మాద్రి జనం వచ్చారు. అలాంటి సమయంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైపి సుభాష్ గాంధీ కలిసి కరాచాలం చేసుకున్నారు. వై పి సుభాష్ గాంధీని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించి షేక్ హ్యాండ్ తీసుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయంతో పాటు 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్తగా ఉన్న దీపికాను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి సుభాష్ గాంధీకి సూచించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తానని సుభాష్ గాంధీ పేర్కొన్నారు.

## గూగూడు శ్రీ కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామిని దర్శించుకున్న నార్పల ఎమ్మార్వో



**నార్పల జూన్ 25 మనం న్యూస్:** గూగూడు గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్పల తహసీల్దార్ అరుణకుమారి, టెంపుల్ కమిటీ సభ్యురాలు పొన్నతోట వనజాక్షి, గ్రామ రెవెన్యూ అధికారి శివరామ్‌తో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన అధికారులు బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## మౌజన్ సాబ్ కు అప్పన్న హస్తం అందించిన సిమ్స్ హాస్పిటల్ ఎండి



### డాక్టర్ నిస్సార్ యాసిన్ ఖాన్ దాతృత్వంతో బాధితుడికి అందచేత

**కదిరి,జూన్25మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎన్ పి కుంట మండల గ్రామంలోని మామోర్ మస్జిద్ మౌజన్ పీరా సాహెబ్ అనారోగ్య పరిస్థితులు స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎన్ వై పి ఎస్ ఎన్ వ్యవస్థాపకుడు నిసార్ యాసిన్ ఖాన్ గురువారం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఇతరుల ద్వారా తెలుసుకొని స్వయంగా ఆయన తన ఇంటి వద్దకు వచ్చి ఈ సహాయాన్ని అందించినందుకు మౌజన్ పీరా సాహెబ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. అల్లాహ్ తనలాంటి బీదవారిని ఆదుకోవడానికి మరింత శక్తి ప్రసాదించాలని మనసారా ప్రార్థించారు.

## వైభవోపేతంగా హుసేన్ హుస్సేన్ ఇమామే ఖాసిం, ఉన్నూరప్ప గ్రామోత్సవం



**నార్పల జూన్ 25 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని నడిపి మకాన్ నందు కొలువైన హుసేన్, హుస్సేన్, ఉన్నూరప్ప స్వామి, ఇమామే ఖాసీం స్వామి బ్రహ్మోత్సవం గురువారం వైభవోపేతంగా భక్తజనుల మధ్య జరిగింది. ఈ గ్రామోత్సవానికి భక్తజనులు విశేషంగా హాజరై స్వాముల కి ఫాతిహాలు నిర్వహించి ముక్కులు చెల్లించుకున్నారు. గ్రామోత్సవంలో భక్తాదులు స్వామి వారికి దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో మకాన్ నిర్వాహకులు ముల్లా సెక్సావలి, ఖాసిం వలి, ముల్లా సమీర్, బద్వేల్ సెక్సావలి, రియాజ్, శ్రీశాంత్, మహబూబ్ పీరా, ఆసిఫ్ సాదక్ మనీ కార్తీక్ సుంకులమ్మనారాయణస్వామి, శివ, సుంకులమ్మ వెంకట్రాముడు ముల్లా ఆఫ్రిది, రియాన్, ముళ్ళ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

### – తుంగభద్ర డ్యామ్ గేట్లు ప్రారంభోత్సవంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం జూన్ 25 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కేవలం నాలుగు నెలల కాలంలోనే తుంగభద్ర డ్యామ్ 33 గేట్లను తొలగించి నూతన గేట్లను ఏర్పాటు చేయడం జరిగింది..నేడు హోస్పెటలోని డ్యామ్ గేట్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి హెలిపాడ్ వద్ద మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభోత్సవానికి ఏపీ ముక్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సీఆర్ పాటిల్, కేంద్ర జలశక్తి మరియు కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు సోమన్న, కేంద్ర జలశక్తి మంత్రి రాజ్ భూషణ్ చౌదరిలతో పాటు మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొని డ్యామ్ గేట్లను ప్రారంభించారు.

## కళలకు కొత్త వెలుగుమైలా నాట్య కళాక్షేత్రం ద్వారా చిన్నారులకు శాస్త్రీయ నృత్య శిక్షణ



**కళ్యాణదుర్గం జూన్ 25 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీసి చిన్నారులకు కూచిపూడి, భరతనాట్యం వంటి ప్రాచీన కళలను అందించాలనే లక్ష్యంతో కళ్యాణదుర్గం పట్టణంలో మైలా నాట్య కళాక్షేత్రంను ఏర్పాటు చేసి సేవలందిస్తున్న నాట్య గురువు సి. మైలారప్ప కళా సేవలు అభినందనీయం. శెట్టూరు మండలం సి. మైలారప్ప స్వగ్రామానికి చెందిన ఆయన చిన్ననాటి నుంచే నృత్య కళపై ఆసక్తి పెంచుకొని తిరుపతిలోని ఎస్వీ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజ్లో భరతనాట్యం విశారద, ప్రవీణ కోర్సులు పూర్తి చేశారు. అలాగే కర్నూలులోని శ్రీ పొట్టి శ్రీరాములు విద్యాలయంలో కూచిపూడి సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు అభ్యసించారు. కళ్యాణదుర్గం పరిసర గ్రామాల నుంచి కూలీ పనులు చేసుకునే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో ఉన్న కళా ప్రతిభను గుర్తించి నృత్యం నేర్పించేందుకు ఆసక్తిగా తీసుకువస్తున్నారని, వారి పట్టుదల చూసి చిన్నారులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో కళాక్షేత్రాన్ని ప్రారంభించినట్లు మైలారప్ప తెలిపారు. మైలా నాట్య కళాక్షేత్రం ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఇక్కడ సుమారు 30 మంది చిన్నారులు కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ పొందుతున్నారు. ఈ కళాక్షేత్రం నుంచి శిక్షణ పొందిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని నాట్య మయూరి అవార్డులు అందుకున్నారు. జిల్లాస్థాయి, తాలూకా స్థాయి పోటీలు, యువజన ఉత్సవాలు, ఆర్డీటీ సంస్థ నిర్వహించిన డ్రామా ఫెస్టివల్ పోటీలు తదితర కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడంతో పాటు కళ్యాణదుర్గం ప్రాంతంలోని పలు దేవాలయాల్లో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే టీవీ కార్యక్రమాల్లో కూడా చిన్నారులతో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. డీడీ యాదగిరి ఛానల్లో తన భార్య ఫోక్ సింగర్ అశ్విని గారితో కలిసి సంగీత, నృత్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్విని గారు కూడా సంగీతంలో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసి కళాక్షేత్రంలోని చిన్నారులకు సంగీత శిక్షణ అందిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మైలా నాట్య కళాక్షేత్రానికి చెందిన చిన్నారులు అమృత, మనస్విజ అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసి నటరాజ నంది అవార్డు అందుకున్నారు. వీరు గత రెండు సంవత్సరాలుగా మైలారప్ప వద్ద శిక్షణ పొందుతున్నారు. వీరి తల్లిదండ్రులు సతీష్ టీచర్, యువరాజ్ పోలీస్‌లు పిల్లలను ప్రోత్సహిస్తూ కళాక్షేత్రానికి సహకరిస్తున్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో శాస్త్రీయ నృత్య శిక్షణకు కొరత ఉన్న సమయంలో మైలా నాట్య కళాక్షేత్రం ఏర్పాటు చేసి చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీస్తూ కళలకు సేవ చేస్తున్న నాట్య గురువు సి. మైలారప్ప కృషి పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

## మద్యంతాగి లారీ నడిపిన డ్రైవర్‌కు రూ.10వేల జరిమానా

### ఎస్సై దిలీప్ కుమార్



తనకల్లు జూన్25 మనంన్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజ ల ప్రాణాలు, ఆస్తుల భద్రతను కాపాడేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తనకల్లు ఎస్సై దిలీప్‌కుమార్ గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మే రకు, కదిరి డీఎస్పీశివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ డ్రైవర్ మద్యం తాగిన స్థితిలో వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించగా మద్యం తాగినట్లు నిర్ధారణ కావడంతో చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేస్తామన్నారు. అనంతరం నిందితుడు రామశేఖర్ రెడ్డి, లారీ డ్రైవర్‌ను కదిరి న్యాయస్థానంలో హాజరుపరచారు. ఈ కేసును విచారించిన కదిరి ద్వితీయ శ్రేణి న్యాయస్థానం (సెకండ్ క్లాస్ కోర్ట్ ) నింది తుడికి రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమేకాకుండా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా భారీ వాహనాలైన లారీలు, బస్సు లు మద్యం తాగి నడపడం వల్ల ఒకేసారి అనేక మంది ప్రాణా లు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తుంగభద్ర గేట్లు పునర్నిర్మాణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన

### : టిడిపి నాయకులు కార్యకర్తలు

**గుత్తి జూన్ 25 మనం న్యూస్ :** పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి టిడిపి నాయకులు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు గుత్తి, పామిడి మండలాల ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పిలుపు మేరకు మరియు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గురువారం గుత్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తుంగభద్ర గేట్లు పునర్నిర్మాణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో తుంగభద్ర గేటును మూసివేయడం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుంగభద్ర గేట్లు పునర్నిర్మాణం చేయడం జరుగుతున్నది. ఈ పునర్నిర్మాణం చేయడం వలన అనంతపురం జిల్లా రైతులకు నీటి సమస్యలు లేకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరి, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ నెంబర్ ఎర్రగుడి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు తొండపాడు మద్దిలేటి, అనగాని దొడ్డి తిమ్మప్ప, కె ఊబిచెర్ల రామచంద్ర, డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణమ, వేణు, టైలర్ భాష మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు రైతు సంఘం అధ్యక్షులు హాజరు కావడం జరిగింది.



# రియల్ ఎస్టేట్‌కు రోగం పట్టిందా... లేక బ్రోకర్లే రోగమా...?



- బ్రోకర్ల ప్రమేయంతో కుదేలవుతున్న రియల్ ఎస్టేట్
- నకిలీ బ్రోకర్లతో..కొనుగోలుదారుడా... అమ్మకం దారుడా... జర జాగ్రత్త..!
- కమీషన్ కోసం కథలు అల్లే బ్రోకర్లు... కొనుగోలుదారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారా..?
- ఆస్తి అమ్మకాల్లో అసలు యజమాని కన్నా బ్రోకర్లే ఎక్కువగా ఎందుకు ఆందోళన పడుతున్నారు..!
-రియల్ ఎస్టేట్ మార్కెట్ కంటే బ్రోకర్ల మాటలే వేగం.. వీటి గురించి "మనం" లో ప్రత్యేక కథనం

**గోరంట్ల జూలై 25 మనం న్యూస్ :** ఒకప్పుడు భూమి కొనుగోలు, అమ్మకం అంటే యజమానులు నేరుగా మాట్లాడుకుని ఒప్పందాలు చేసుకునేవారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పట్టణాలు, మండల కేంద్రాల్లోని టీ స్టాళ్లు, హోటళ్లు, కూడళ్ల వద్ద గుంపులుగా కనిపించే వారిలో అధిక సంఖ్యలో రియల్ ఎస్టేట్ బ్రోకర్లే ఉంటున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఉదయం గ్రామాల నుంచి పట్టణాలకు చేరుకునే కొందరు బ్రోకర్లు ఏ భూమి ఎవరిది, ఎవరు అమ్మబోతున్నారు, ఎవరు కొనాలనుకుంటున్నారు, ఇటీవల ఏ ప్లాట్ విక్రయమైంది వంటి సమాచారాన్ని సేకరించి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో నిజాయితీగా పనిచేసేవారు ఉన్నప్పటికీ, కొందరు మాత్రం కమీషన్ కోసమే వ్యవహారాలను తారుమారు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకు కమీషన్ వచ్చే అవకాశం లేని సందర్భాల్లో సంబంధిత ఆస్తిపై అనుమానాలు సృష్టించడం, డాక్యుమెంట్లు సరిగా లేవని చెప్పడం, కోర్టు కేసులు ఉన్నాయని ప్రచారం చేయడం, కుటుంబ వివాదాలు ఉన్నాయని భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. ఫలితంగా నిజమైన కొనుగోలుదారులు వెనక్కి తగ్గే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అదే తమకు కమీషన్ వచ్చే పార్టీ అయితే మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. ఆస్తికి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని చిన్నచూపు చూస్తూ, మేమున్నాం, ఇది బంగారు భవిష్యత్తు, కొన్ని నెలల్లోనే రెట్టింపు ధరకు అమ్మిస్తాం అంటూ ఆశలు కల్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొందరు అమాయకులు ఈ మాటలను నమ్మి జీవిత పొదుపులను పెట్టుబడిగా పెట్టి తర్వాత ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయని తెలుస్తోంది. మరోవైపు కొందరు బ్రోకర్లకు భూమి చట్టాలు, రిజిస్ట్రేషన్ నిబంధనలు, రెవెన్యూ రికార్డులపై సరైన అవగాహన లేకపోయినా నిపుణుల్లా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. డాక్యుమెంట్లు చదవలేని స్థితిలో ఉండి కూడా కోట్ల రూపాయల ఆస్తులపై సలహాలు ఇవ్వడం ప్రమాదకరంగా మారుతోందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇంకా కొందరు బ్రోకర్లు ఒకే ఆస్తిని పలువురికి చూపించడం, ధరలను కృత్రిమంగా పెంచడం, యజమాని చెప్పిన ధరకు అదనంగా లక్షలు జోడించి కొనుగోలుదారుల నుంచి వసూలు చేయడం, అడ్వాన్స్ పేరుతో డబ్బులు తీసుకుని తర్వాత చేతులు దులుపుకోవడం, నకిలీ హామీలతో పెట్టుబడిదారులను ఆకర్షించడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొనుగోలుదారులు ఏ ఆస్తి కొనుగోలు చేసే ముందు డాక్యుమెంట్లను న్యాయ నిపుణులతో పరిశీలించుకోవడం, రెవెన్యూ రికార్డులను ధృవీకరించుకోవడం, కేవలం బ్రోకర్ల మాటలను నమ్మి నిర్ణయాలు తీసుకోకపోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి పారదర్శకత, నమ్మకం అత్యంత అవసరం. కొందరు అక్రమ బ్రోకర్ల చర్యల వల్ల మొత్తం రంగానికే చెడ్డపేరు వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**బ్రోకర్ల సాధారణ మోసాలు మోసాలు చూస్తే..**

కమీషన్ కోసం తప్పుడు ప్రచారం,డాక్యుమెంట్లపై అనవసర అనుమానాలు, ధరలను కృత్రిమంగా పెంచడం,అడ్వాన్స్ తీసుకుని మాట మార్చడం, కోర్టు కేసులు ఉన్నా దాచిపెట్టడం, త్వరలో భారీ లాభాలు అంటూ ఆశలు కల్పించడం ఒకే ఆస్తిని పలువురికి చూపించడం, యజమాని, కొనుగోలుదారుల మధ్య అపోహలు సృష్టించడం ఇవే వారు నకిలీ బ్రోకర్లు చేసే నిర్వాహకపు పనులు, అదే కొనుగోలుదారుడు చేయాల్సిన పని ఒక్కటే...భూమి కొనుగోలు జీవితంలో ఒకసారి... కానీ తప్పు నిర్ణయం జీవితాంతం భారం అనే హెచ్చరికతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ఇంకో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో భాగస్వాములుగా ఉన్నారనే చర్చ ప్రజల్లో సాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగ నిబంధనల ప్రకారం వ్యాపార కార్యకలాపాలకు పరిమితులు ఉన్నప్పటికీ, బంధువులు, స్నేహితులు లేదా ఇతరుల పేర్లతో భూముల కొనుగోలు, అమ్మకాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.





**-రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిందని ఎవరైనా ప్రస్తావిస్తే – కొందరు బ్రోకర్ల సమాధానం....**

అవునప్పా... ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మార్కెట్ పడిపోయింది వ్యాపారం లేదు,కొనేవాళ్లు లేరు,అంటూ ప్రభుత్వాలపై నెపం నెట్టేస్తూ అసలు పరిస్థితులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మరోవైపు అదే బ్రోకర్లు తమకు కమీషన్ వచ్చే పార్టీ దొరికితే మాత్రం ఇప్పుడే కొనాలి,రేపు ఈ ధర దొరకదు, పరిశ్రమలు వస్తున్నాయి,డబుల్ అవుతుంది, ఇది గోల్డెన్ ఛాన్స్,అంటూ భూముల ధరలను ఆకాశానికి ఎత్తేస్తున్నారని కొనుగోలుదారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ బాగోలేదని ఒకవైపు ప్రచారం చేస్తూనే, మరోవైపు అదే భూమిని అత్యంత లాభదాయకమైన పెట్టుబడిగా చూపించడం వెనుక అసలు ఉద్దేశం కమీషన్ మాత్రమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. దీంతో వాస్తవ పరిస్థితులు తెలియని అమాయక భూ యజమానులు, పెట్టుబడిదారులు తప్పుదోవ పడుతున్న సందర్భాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. కొంతమంది బ్రోకర్లు గ్రామాల్లో భూమి యజమానులను మభ్యపెట్టి తక్కువ ధరకు ఒప్పందాలు చేసుకుని, అదే భూమిని కొద్ది రోజుల్లోనే లక్షలు, కోట్ల రూపాయల అదనపు లాభంతో విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారాల్లో అసలు యజమానికి రావాల్సిన ప్రయోజనం మధ్యవర్తుల జేబుల్లోకి వెళ్తోందని పలువురు పేర్కొంటున్నారు. భూమి విలువ పెరిగిందా... లేక బ్రోకర్ల కమీషన్ విలువ పెరిగిందా? అనే ప్రశ్న ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ వినిపిస్తోంది. కొందరు అక్రమ సంపాదనతో విలాసవంతమైన జీవితాలు గడుపుతుండగా, భూమి అమ్మిన రైతు మాత్రం కొద్ది కాలానికే చేతులు కాల్చుకున్న సందర్భాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత లేకపోవడం, అధికారిక సమాచారం అందుబాటులో లేకపోవడం, అమాయక ప్రజల అవగాహన లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే కొనుగోలు, అమ్మకాలు చేసే ముందు ప్రతి అంశాన్ని స్వయంగా ధృవీకరించుకోవడం, న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం, కేవలం బ్రోకర్ల మాటలను నమ్మి నిర్ణయాలు తీసుకోకపోవడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**బ్రోకర్... కొనేవాడికి ఒక మాట... అమ్మేవాడికి మరో మాట..!**
**ప్రజానాడి... భూమి అమ్మేది యజమాని... లాభం పొందేది బ్రోకరా..?**

## నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో జిల్లాలో ప్రత్యేక నిఘా

**-పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువులో ప్రత్యేక నిఘా...ఆధునిక సాంకేతికతతో శాంతిభద్రతల పటిష్టీకరణ**



**పుట్టపర్తి, జూన్ 25 మనం న్యూస్ :** జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నైట్ విజన్ డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలు, జనసమ్మర్ధ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలు, ఉత్సవాలు జరిగే ప్రదేశాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో పర్యవేక్షణ చేపడుతున్నారు. అనుమానాస్పద కదలికలను గుర్తించి నేరాలను ముందుగానే అరికట్టే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం రాత్రి ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప తన సిబ్బందితో కలిసి పుట్టపర్తి అర్బన్ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి, పుట్టపర్తి టౌన్, బుక్కపట్నం టౌన్, మెయిన్ రోడ్, కొత్తచెరువు నెహ్రూ సర్కిల్‌తో పాటు పరిసర గ్రామీణ ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిర్వహించారు. డ్రోన్ పర్యవేక్షణ ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్-100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సహకారంతో మరింత మెరుగైన భద్రతా వాతావరణాన్ని కల్పిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.









## వివిధ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సవిత

**గోరంట్ల, జూన్ 25 మనం న్యూస్ :** బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి శ సవితమ్మ గురువారం గోరంట్ల మండలంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా వడిగేపల్లి పంచాయతీ బత్తలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు సన్నప్ప కుమారుడి వివాహ వేడుకకు మల్లాపల్లిలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో హాజరైన మంత్రి సవితమ్మ, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గోరంట్లలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో పల్లి గ్రామానికి చెందిన భూత్ కన్వీనర్ గంగాధర్ కుమార్తె, మల్లాపల్లికి చెందిన తలారి లింగప్ప కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి గోరంట్లలోని వాసవి కళ్యాణమండపంలో బూదిలవాండ్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గోరంట్ల మండలం ఖాజాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివ శంకర యాదవ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, కుటుంబ బంధాలు, సంప్రదాయాలు సమాజానికి బలమైన పునాదులని పేర్కొన్నారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.





# 2025 లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి ..యూటీఎఫ్

**కదిరి జూన్ 25 మనం న్యూస్:** 2025 సంవత్సరములో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు కార్యదర్శి మల్లికార్జునలు తెలిపారు. గురువారం స్థానిక వేమారెడ్డి కూడలి వద్ద గల ఎన్జీవో హోమ్ నందు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షతన యూటిఎఫ్ కదిరి డివిజన్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే నెలలోగా మంచి మధ్యంతర భృతిని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు.పి ఆర్ సి కమిషన్ ను నియమిస్తానని, ఆర్థిక బకాయిలను చెల్లించడానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా దాదాపు 20 సంవత్సరాల ఉద్యోగ సేవలను వివిధ పాఠశాలల్లో అందించిన ఉపాధ్యాయుల కు టెట్ పరీక్షలు వ్రాయాలి అని ,ఇది కోర్టు తీర్పు అని ప్రభుత్వ వాదిస్తుందన్నారు .కనీసం భాగస్వామ్యమైన కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి తో రివ్యూ పిటిషన్ వేయించడంలో కూడా విఫల విఫలమయ్యారని వారు తెలిపారు ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ షెడ్యూలు ను ప్రకటించాలని వారు తెలియజేశారు.జిల్లా నాయకులు రవివర్ధన్ రెడ్డి, మధుసూదన్, ఆజం బాషా, సంతోష్ కుమార్ మాట్లాడుతూ 2025 ప్రభుత్వ బదిలీలలో ఎనిమిది సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకొని బదిలీ పొందిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని, ఇప్పటికే 1 సంవత్సర కాలం గడిచిపోయిందని, 2025 బదిలీ ఉపాధ్యాయుల స్థానంలో




అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పురపాలక పాఠశాలల విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టాలనీ. విద్యార్థుల యొక్క విలువైన విద్యా సంవత్సరం నష్టపోకుండా తక్షణమే ఉపాధ్యాయులని సర్దుబాటు చేయాలన్నారు .ఏకోపాధ్యాయ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను అదనంగా కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే సహ ఉపాధ్యాయ సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, పది మండలాలు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమణ నాయక్, రమేష్, నజీర్ బాషా, బ్రహ్మేంద్ర,మహేష్ రెడ్డి, నాగేంద్ర, పవన్, యుగంధర్ రెడ్డి,పగిడిపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పెడబల్లి వెంకట సిద్ధారెడ్డి

**నల్లచెరువు జూన్ 25 మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన యనమల ఆనంద్ రెడ్డి,సోమిరెడ్డిల నూతన గృహప్రవేశం ఆహ్వానం మేరకు గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పెడబల్లి వెంకట సిద్ధారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా యనమల కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.పూజాకార్యక్రమంలో పాల్గొని నూతన గృహ ప్రవేశ దంపతులకు మాజీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి,మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కురుకూరు నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి,పోరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ రమణారెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు. అలాగే ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో, సంప్రదాయాలను పాటిస్తూ మొహర్రం వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు. రాష్ట్రంలో సుఖశాంతులు నెలకొని ప్రజలందరూ ఆనందంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.